విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 01,జూలై 2024

నా విజయంలో ప్రతి కార్యకర్త శ్రమ అమోఘం

విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గ ఎమ్మెల్యేగా నావిజయంలో ప్రతి కార్యకర్త శ్రమ అమోఘమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. కనగానపల్లి మండల కేంద్రంలో సర్పంచు పరిమళ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం విజయోత్సవ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాతతొలిసారి ఎమ్మెల్యే సునీత కనగానపల్లికి రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఎంపీ పార్థసారథితో పాటు పరిటాల సునీత, సర్పంచు పరిమళ రామకృష్ణతో భారీ ఊరేగింపు నిర్వహించారు. అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇంతటి ఘన విజయాన్నిచ్చిన మిమ్మల్నిఎప్పటికీ మరువలేమన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా భారీ మెజార్టీ ఇచ్చారని.. ఇది తన పై మరింత బాధ్యత పెంచింద న్నారు. కనగానపల్లి మండలానికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని స్పష్టం చేశారు. మీకు ఏఅవసరం వచ్చినా, ఏ కష్టం వచ్చినా నేనున్నానని మర్చిపోవద్దన్నారు. ఈ ప్రాంతానికి సాగునీటి కొరత లేకుండా చేస్తానన్నారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ నా విజయంలో రాప్తాడు నియోజకవర్గం కీలక భూమిక ఉందన్నారు. ఈ ప్రాంతానికి కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చేందుకు శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

విశాలాంధ్ర-అనంతపురం: ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్య సంరక్షణ అనే అంశంపై చిత్తూరు జిల్లా పాకాల వేముల కళాశాల ట్రిపుల్ ఈ బీటెక్ విద్యార్థినిలుకమ్యూనిటీ సర్వీసెస్ ప్రాజెక్ట్ లో భాగంగా ఆదివారం స్థానిక రాజమ్మ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిసందర్శించి వైద్యాధికారి మిథున్ కలిసి ఆరోగ్య సంరక్షణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు హరిత, చందన, గ్రీష్మ,కీర్తి,రూపలు మాట్లాడుతూ డా.మిథున్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టులో భాగంగా సీజనల్ వ్యాధులు అయిన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా ఇతర జబ్బులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుసున్నారు. ప్రతిఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా పుట్టకుండా నిర్మూలానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు. ముఖ్యంగా డయేరియా ప్రబలకుండా పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ సబ్జెక్టుతోపాటు కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యం వారి అలవాట్లు, ఇతర అంశాలపై ఆధారపడి ఉందన్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని వారు సూచించారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో అలసత్వం వద్దు

విశాలాంధ్ర-శింగనమల: నియోజకవర్గ పరిధిలోని శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం,నార్పల,పుట్లూరు, యల్లనూరు మండలాలలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ దారులకు సోమవారం (నేడు) ఉదయం 6 గంటల నుంచి పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలని నియోజకవర్గంలోని 6 మండలాల ఎంపీడీవోలకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ప్రతిలబ్దిదారుని ఇంటికెళ్లి పంపిణీ చేయాలని,ఈ విషయంలో ఎంపీడీవో కార్యాలయ, గ్రామపంచాయితీ, సచివాలయ అధికారులు అలసత్వం వీడి పంపిణీ చేయాలని పేర్కొన్నారు. డయేరియా,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారణకు పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు శుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

ఎండియు వాహనాల ద్వారా బియ్యం పంపిణీ

విశాలాంధ్ర-రాప్తాడు: నేటి నుంచి ఎండియు వాహనాల ద్వారా లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ సీతారాం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పౌరసరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు జేసి కేతన్‌గార్గ్ ప్రకటన విడుదల చేశారన్నారు. తెల్ల కార్డున్న వారందరికీ పౌష్టికమైన ఫోర్టిఫైడ్ బియ్యాన్ని ప్రతి సభ్యునికి ఐదు కేజీలు,అంత్యోదయ కార్డుదారులకు 35 కేజీల బియ్యం, బియ్యం బదులుగా రాగులు, జొన్నలు మూడు కేజీల వరకు ఉచితంగా ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తామన్నారు. నిత్యావసర సరుకులు సజావుగా పంపిణీ జరగడానికి తగిన చర్యలు తీసుకునేలా సంబంధిత సిబ్బందిని సూచనలు ఇచ్చామన్నారు.

ఎంబీఏకు ఉజ్వల ఉపాధి-డేటా అనాలసిస్

విశాలాంధ్ర- జేఎన్టీయూఏ : డేటా అనాలసిస్ పట్టు సాధిస్తే ఎంబీఏ విద్యార్థులకు ఉజ్వల ఉపాధి ఉందని నిపుణుడు అశోక మహిళ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.టి. శేషుకిరణ్ పేర్కొన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని ఎంబీఏ విభాగంలో డేటా అనాలసిస్ సదస్సు రెండు రోజులు పాటు చేపట్టుగా ఆదివారంతో ముగిసినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..టూల్స్‌పై పూర్తిస్థాయిలో పట్టుసాధించి సాంకేతిక విజ్ఞానాన్ని జోడించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలు చేజిక్కించుకోవచ్చన్నారు. అనంతరం ఎంబీఏ విభాగధిపతి టి.నారాయణరెడ్డి మాట్లాడుతూ సమాచారరంగంలో ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గాలు డేటా అనాలసిస్ అందిస్తూ ఉందన్నారు. పారిశ్రామిక పురోగతిలో నిర్మాణాత్మక నిర్ణయాలు అమలు, ప్రాజెక్టుల రూపకల్పనలో కీలకం కానున్న నేపథ్యంలో ఎంబీఏ విద్యార్థులు మేధో వికాసాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లక్ష్మణ్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

పింఛన్ దారుల అసలైన పండుగ నేడే ఎమ్మెల్యే పరిటాల

విశాలాంధ్ర-రాప్తాడు: రాష్ట్రంలో 65 లక్షల మందికి పైగా పింఛను దారులకు అసలైన పండుగ నేడని.. ఆపండుగలో ప్రతిఒక్కరం భాగస్వాములవుదామని ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఒక్కోపింఛన్‌దారుడికి రూ.7 వేల ఒక్కసారి అందుకోబోతున్నారన్నారు. ఇది సీఎం చంద్రబాబుతోనే సాధ్యమైందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పింఛన్ రూ.వెయ్యి పెంచడంతో పాటు ఏప్రిల్ నుంచి మూడు నెలల సొమ్ము కలిపి ఒకేసారి ఇస్తున్నామన్నారు. అందుకే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క నాయకుడు పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. కూటమికి చెందిన మండల, గ్రామ, వార్డుస్థాయి నాయకులంతా సచివాలయ సిబ్బందితో కలసి ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మరోవైపు సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పరిటాల సునీత నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పాల్గొననున్నారు.ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి, రాప్తాడు మండల కేంద్రం, అనంతరం కనగానపల్లి మండలం మామిళ్లపల్లి, చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంల, రామగిరి మండల కేంద్రాల్లో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

అయ్యవారిపల్లికి సురక్షిత నీరు అందుతోంది శుద్ధ అపద్ధమే..!

నీరు అందక అల్లాడుతున్న గ్రామస్తులు

దత్తత గ్రామాన్ని ఆదుకోని అల్ట్రాటెక్ పరిశ్రమ

విశాలాంధ్ర-తాడిపత్రి: సర్వసాధారణంగా ఏ ప్రాంతం లోనైనా పరిశ్రమ స్థాపిస్తే ఆ ప్రాంతంలోని గ్రామాలను ఆ పరిశ్రమ దత్తతకు తీసుకొని మౌలిక వసతుల కల్పన, గ్రామాభివృద్ధికి నిధులు ఖర్చు చేస్తామని, ఆయా గ్రామాల ప్రజలకు భరోసా, హామీ ఇస్తారు. అందులో భాగంగానే మండలంలోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ 2012లో అయ్యవారిపల్లిలో సురక్షిత మంచినీటి పథకం కింద ఆ గ్రామ ప్రజలకు శుద్ధ జలం అందించడానికి శుద్ధజల కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ శుద్ధ జల కేంద్రం కొన్ని సంవత్సరాల కాలం ప్రజలకు శుద్ధ జలం అందించింది. కానీ దాదాపు ఎనిమిదేళ్లుగా నుండి మండలంలోని అయ్యవారిపల్లి గ్రామ ప్రజలు సురక్షిత మంచినీరు అందడం లేదు. దీంతో గ్రామ ప్రజలు భోగసముద్రానికి వెళ్లి సురక్షిత మంచినీరు క్యాన్ రూ.15 లకు కొనుగోలు చేసి మంచినీరు తాగుతున్నామన్నారు. పేద ప్రజలైతే గ్రామంలోని ఫ్లోరైడ్ నీళ్లే తాగి అనారోగ్య పాలవుతున్నారు. ఈ విషయాన్ని అల్ట్రాటెక్ పరిశ్రమ మేనేజ్మెంట్‌కు, పరిశ్రమ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశామని ప్రజలు చెప్పారు. కానీ పరిశ్రమ మేనేజ్మెంట్, అధికారులు పట్టించుకోలేదని ప్రజలు వాపోతున్నారు. దత్తత గ్రామాలను మౌలిక వసతులు, గ్రామాల అభివృద్ధి చేస్తాం అని పరిశ్రమలో ప్రజా వేదిక ఏర్పాటు చేసినప్పుడు పరిశ్రమ మేనేజ్మెంట్ అధికారుల, ప్రజల ముందు గొప్పలు చెపుతాయి. కానీ క్షేత్ర స్థాయిలో మాత్రం మౌలిక వసతులు కల్పనలో విఫలమైందని చెప్పవచ్చు. ప్రజల విరమణ: సురక్షిత మంచినీరు అందకపోవడం బాధాకరం. మౌలిక వసతుల కల్పనలో భాగంగా అల్ట్రాటెక్ పరిశ్రమ కనీసం సురక్షిత మంచి నీరు అందించలేకపోవడం బాధాకరం. అయ్యవారిపల్లి గ్రామం దత్తత గ్రామం అని అల్ట్రాటెక్ పరిశ్రమ చెప్పుకోవడమే తప్పు చేసింది ఏమీ లేదన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర-యాడికి: ఆదివారం పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్ట్ చేసినట్లు సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.. యాడికి మండల పరిధిలోని చింతలపల్లి గ్రామానికి చెందిన 9 మంది పేకాట ఆడుతున్నారన్న సమాచారం అందడంతో తన సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకుని వారి వద్ద నుండి రూ .28,140 రూపాయలు నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ నాగార్జున రెడ్డి తెలిపారు.

చిరుద్యోగులపై వేధింపులు..!

జేఎన్టీయూలో అంతఃకరణ శుద్ధి అమలు అయ్యేనా..!!

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ:బోధన, పరిశోధనాత్మక రంగాల్లో విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసి విశ్వప్రగతికి నాంది పలకాల్సిన ఆచార్యులు రాజకీయ నేతలు కబంధ హస్తాల్లో ఇరుక్కుని నామినేటెడ్ పోస్టులతో మేధో సంపదను, విశ్వసనీయతను కోల్పోయిన ఆచార్యులలో అంతకరణ శుద్ధి అమలుకు నోచుకుంటుందా అన్నది..? ప్రశ్నార్థకంగా మారుతూ ఉన్న తరణం నెలకొన్నది. విశ్వవిద్యాలయంలో కొందరు ఆచార్యులు తీరు అందరిని ఆశ్చర్యపరుస్తూ ఉంది..! వెసీపీ కండువా కప్పుకోలేదు కానీ.. వారు వైకాపాకు వీర విధేయతను చాటారని విశ్వవిద్యాలయం ఉద్యోగులు పేర్కొంటూ ఉండడం గమనార్హం. కొందరు బోధన, బోధ నేతర ఉద్యోగులును, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఒక వర్గం వారిని నిరంతరం వేధింపులకు గురిచేసిన వారికి నేడు ప్రజల మన్నలను పొందిన కూటమి ప్రభుత్వం నెలకొనడంతో అవినీతి, నిధుల దుర్వినియోగం, ఉద్యోగ నియామకాలు, వాస్తవ విషయాలు వెలుగులోకి రానున్నాయి. కొందరు ఆచార్యులు, బోధ నేతర సిబ్బంది పరిపాలన భవనంలో విధులుకు హాజరు కాకుండా నేటిక జీతాలుపొందుతూ.. నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న సంరక్షించేవారు కరువయ్యారు.ఆచార్యులపై చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యపు వైఖరి నిదర్శనంగా విశ్వవిద్యాల యంత్రాంగం నిలుస్తూ ఉంది.

చిరుద్యోగులపై వేధింపులు

ఎలాంటి కలహాలకు పోకుండా విధులు చేస్తున్న ఉన్న టీడీపీ సానుభూతిపరులైన చిరుద్యోగులపై వైసీపీ ఆచార్యులు వేధింపులు పర్వం కొనసాగించారని పలువురు ఉద్యోగులు పేర్కొన్నారు. చెప్పిన మాటవినకుంటే.. విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలో దూరంగా బదిలీ చేపట్టి తమ అధికార బలాన్ని చెబుతూ మానసికఒత్తిడి, ఆరోగ్యరుగ్మతలకు గురి అయ్యేలా చేశారన్నారు. విధులు చేపట్టడం ఒక ఎత్తు అయితే మరోవైపు వ్యక్తిగత అవసరాలకు సైతం వినియోగించుకొని పెత్తందారి వ్యవస్థను నడిపారని అన్నారు. నిరంకుశత్వ విశ్వవిద్యాలయ పరిపాలనకు స్వస్తి పలికే.. సంస్కరణ, ప్రక్షాళన దిశగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జేఎన్టీయూలో వీసీ నియామకం చేపట్టాలని ఉద్యోగులు ఆశిస్తూ ఉన్నారు.

ఎన్నికల వ్యయ ఖర్చుకు సంబంధించిన తుది లెక్కల వివరాలు సమర్పించాలి జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: సాధారణ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీలు వారి ఎన్నికల వ్యయ ఖర్చుకు సంబంధించిన తుది అకౌంట్స్ సమర్పించాలని పార్లమెంటరీ నియోజకవర్గంకు సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే ఐ.ఆర్.ఎస్ పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన అకౌంట్ రీ కన్సలేషన్ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో కలిసి అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గంకు సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే ఐ.ఆర్.ఎస్ (సీనియర్ అధికారి), జిల్లాలోని రాయదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు నితిన్ అగర్వాల్ ఐ.ఆర్.ఎస్, జిల్లాలోని అనంతపురం అర్బన్, రాప్తాడు, సింగనమల, కళ్యాణదుర్గం నియోజక వర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు రాందాస్ టి.కాలే, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే మాట్లాడుతూ సాధారణ ఎన్నికలను జిల్లాలో విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు వారి రికార్డులను, రిజిస్టర్లను, అకౌంట్ బుక్‌లను డిఈఎంసికి సమర్పించాలన్నారు.ఈనెల 3 లోపు ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు. ఎన్నికల కమీషన్ నియమాలు,నిబంధనలను అనుసరించాలన్నారు.ప్రతిఒక్కరూరిజిస్టరింగ్, రికార్డింగ్ ఎక్స్పెండిచర్ వివరాలు అందించాలని, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన నియమ, నిబంధనలను ప్రతిఒక్కరికి తెలియజేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జిల్లా యంత్రాంగం ఎన్నికల్లో ఎంతో కష్టపడి పని చేశారని అభినందించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు నితిన్ అగర్వాల్ ఐ.ఆర్.ఎస్.మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థులు, రాజకీయ పార్టీలు మైంటైన్ చేసిన అకౌంట్స్ వివరాలు పూర్తిగా అందించాలన్నారు. ఏదైనా సందేహాలు ఉన్నా తమకు దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాందాస్ టి.కాలే మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయిన అనంతరం చేపట్టే అకౌంట్ రీ కన్సలేషన్‌పై అభ్యర్థులు, రాజకీయ పార్టీలు అవగాహన కలిగి ఉన్నారన్నారు. రిజిస్టర్స్, బ్యాంక్ ఖాతా వివరాలు, స్టేట్మెంట్స్, అన్ని వివరాలు అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సమర్పించాలన్నారు.

ఎన్నికల్లో వ్యయ పరిశీలకులు కీలకపాత్ర పోషించారు

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో చివరి ఘట్టానికి చేరుకుందని, ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత 30వ రోజుల లోపల అభ్యర్థుల అకౌంట్స్ ఫైనలైజ్ కావాల్సి ఉందని, ఈ విషయమై అకౌంట్ రీ కన్సలేషన్ మీటింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈనెల 11వ తేదీ లోపు ఎన్నికల కమీషన్‌కుఅభ్యర్థులందరు, రాజకీయ పార్టీల అకౌంట్స్ వివరాలు పంపించాల్సి ఉందన్నారు. జిల్లాలోఈ నెల 3 లోపు తుది అకౌంట్ల వివరాలు ఫైనలైజ్ చేయాలన్నారు. ఈనెల 30, జూలై 1, 2వ తేదీలోపు అన్ని రిపోర్ట్‌లను డిఈఎంసికి సమర్పించడం పూర్తి కావాలన్నారు. ఫలితాలు వెల్లడైన 30 రోజుల్లోపు ప్రతిఅభ్యర్థి తమ వ్యయ వివరాలు బిల్లులతో సహా సమర్పించాలన్నారు. పరిమితికి మించి ఖర్చు చేసినా, లెక్కలు సరైన సమయంలో చూపకున్నా ఆ అభ్యర్థులపై అనర్హత వేటు పడటంతోపాటు తర్వాత ఎన్నికల్లో పోటీ చేసే అర్హత కూడా కోల్పోతారని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం పోటీ చేసిన ప్రతి అభ్యర్థి తమ నామినేషన్ తేదీ నుంచి ఎన్నికల ఫలితాల తేదీ వరకు ఖర్చు చేసిన వివరాలకు సంబంధించిన నివేదిక, ఎక్స్పెండిచర్ డీటెయిల్స్ షెడ్యూల్ 1 నుంచి 11 వరకు అన్ని ఖర్చుల వివరాలు, బిల్లులు, ఓచర్లు, అఫిడవిట్స్, బ్యాంకు పుస్తకాలు, ఎబిసి రిజిస్టర్లు ఖచ్చితంగా సరి చూసుకొని అభ్యర్థి సంతకంతో జులై 3వ తేదీలోగా సమర్పించాలన్నారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియకు అభ్యర్థులు, ఏజెంట్లు చాలా బాగా సహాయ సహకారాలు అందించారన్నారు. వ్యయ పరిశీలకులు జిల్లాకు వచ్చి ఎన్నికలకు సంబంధించి సలహాలు, సూచనలు అందించారని, పరిశీలకులు అందరూ ఎన్నికల్లో చాలా కీలకపాత్ర పోషించారని, వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల నియమావళి అనుసరించి ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిసిఓ అరుణకుమారి, ఆర్డీవోలు జి.వెంకటేష్, వి.శ్రీనివాసులు రెడ్డి, తాడిపత్రి ఆర్ఓ శిరీష, టూరిజం ఆర్డీ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లా ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీం అధికారులు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీకి సర్వం సిద్ధం-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: నేటి సామాజిక భద్రత పింఛన్ల పంపిణీని ఎన్టీఆర్ భరోసా పేరుతో లబ్ధిదారులకు అందజేయబోతు న్నామని, ఇందుకు సర్వం సిద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమా ర్ పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం కలెక్టరేట్లో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రతపింఛన్ల పంపిణీపై పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల పిం ఛన్‌తో పాటు ఏప్రిల్ నుంచి 11 రకాల పింఛన్లకు సంబంధించిన మూడు నెలల అరియర్స్ కూడా ఇ వ్వబోతున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పింఛన్ల పెంపకం కూడా చేయడంతో పెంచిన మొత్తాన్ని ఇవ్వబోతున్నామన్నారు. 11 కేట గిరీల వాళ్లకు పింఛన్ల మొత్తం రూ.3 వేల నుంచి రూ.4 వేలకు చేయడం, పూర్తిగా వికలాంగులకు రూ.5వేల నుంచి రూ.15 వేలకు పెంచడం జరిగిందని, పెంచిన మొ త్తాన్ని సోమవారం ఉదయం 6 గంటల నుంచి అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు వారి చిరునామాలో ఉదయం 6 గంటల నుంచి అందుబాటులో ఉండాలని సూచించారు. సోమవారం ఒక్క రోజే 100 శాతం పంపిణీ చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. నేడు జిల్లాలో 2,89,508 మంది లబ్ధిదారులకు రూ.197.44 కోట్లను అందజేస్తున్నామ న్నారు. గ్రామ, మండలస్థాయిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను క్లస్టర్ మ్యాపింగ్ చేయడం జరిగిం దని, 50 ఇళ్లకు ఒకరిని మ్యాపింగ్ చేశామని తెలిపారు. శని, ఆదివారాల్లో గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఉద్యోగుల పరిచయాలు చేయించడం జరిగిందన్నారు. ఎవరెవరు ఉద్యోగులను తెలుసుకోలేదో వారు వెల్ఫేర్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రటరీలు అడిగి తెలుసుకోవాలన్నారు. సోమవారం ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందించడం జరుగుతుందని, ఇంటి వద్దకు వచ్చి పెన్షన్లు ఇచ్చేటప్పుడు ఉద్యోగులు లబ్ధిదారులకు తెలిసి ఉండాలన్నారు. పింఛన్ డబ్బులు, అక్నాలెడ్జ్మెంట్ (పెన్షన్ తీసుకున్నట్లు అక్నాలెడ్జ్మెంట్ పై సంతకం లేదా వేలిముద్ర వేయాల్సిన అవసరం ఉంది), రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం ప్రింట్ చేసి లిఖితపూర్వకంగా ఉన్నటువంటిది అందజేయడం జరుగుతుందన్నారు. మొదటి రోజే పూర్తిగా పెన్షన్ల పంపిణీ అయ్యేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియకు అందరూ సహకరించాలని కోరారు.

రేషన్ కార్డుదారులకు ఇంటి వద్దనే బియ్యం పంపిణీ

విశాలాంధ్ర-అనంతపురం: కమీషనర్, పౌర సరఫరాల శాఖ వారి ఉత్తర్వుల మేరకు, జిల్లా లోని రైస్ కార్డుదారులందరికి నేటి నుండి ప్రభుత్వం రెగ్యులర్ పిడిఎస్ క్రింద ఉన్న తెల్ల రైస్ కార్డుదారులందరికి పౌష్టికమైన ఫోర్టిఫిడ్ బియ్యం ప్రతి సభ్యునికి 5 కేజీలు, అంత్యోదయ (ఏఏవై) కార్డుదారులకు 35 కేజీల బియ్యం, బియ్యంకు బదులుగా రాగులు మరియు జొన్నలు 3 కేజీల వరకు ఉచితంగా ఎం డి యూ ల ద్వారా అందరు కార్డుదారులకు వారి ఇంటి వద్దకే పంపిణీ చేయబడును. కావున తహశీల్దార్లు,ఉప తహశీల్దార్లు (పౌర సరఫరాలు) నిత్యావసర సరుకుల పంపిణీ సజావుగా జరగడానికి తగిన చర్యలు తీసుకొని పర్యవేక్షించవలసినదిగా ఆదేశించారు.

నేడు లబ్ధిదారులకు పించన్ల పంపిణీ

విశాలాంధ్ర-రాప్తాడు: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం (నేడు) ం 6 గంటల నుండే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తామని ఎంపీడీవో గీతావాణి శనివారం తెలిపారు.అర్హులై ఇదివరకు పింఛన్లు పొందు తున్న ప్రతి ఒక్కరికీ పెంచిన మొత్తం నెలకు రూ.4వేల వేలతో పాటుగా సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ హామీ ప్రకారం ఏప్రిల్ నెల నుండీ పెంచిన మొత్తం నెలకు రూ.1000 ప్రకారం మొత్తం మూడు నెలలకు రూ.3000వేలతో కలిపి వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లను ఇంటి వద్దకు వచ్చి పంపిణీ చేస్తామన్నారు.

అనారోగ్యంతో చేనేత కార్మికురాలు మృతి

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కోన రోడ్డులో ఇబ్రహీం, ఫక్రూబి దంపతులు చేనేత వృత్తిపై ఆధారపడి జీవించేవారు. గత ఆరు నెలల నుండి ఫక్రుబికి అనారోగ్యం బారిన పడడంతో వైద్య పరీక్షలు చేయించడంతో బ్లడ్‌క్యాన్సర్అని తేలడంతో హైదరాబాదు లోని ఎం.ఎన్.జి.ఆసుపత్రిలో చికిత్స చేస్తున్నారు.శనివారం ఫక్రుబి(36)అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలికి కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నడంతో పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

అసత్య ఆరోపణలు చేయడం తగదు -పెన్నాహోబిలం ఆలయ ఈవో

విశాలాంధ్ర-ఉరవకొండ: కొంతమంది కౌలు రైతులు ఆధారాలు లేని ఆరోపణలు చేయటం హాస్యాస్పదంగా ఉందని పెన్నహోబిలం ఆలయ విజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు తాము ఎలాంటి అసౌకర్యాలకు గురి చేయలేదన్నారు. నీటి వసతి కోసం ఏర్పాటు చేసిన సంగతులు కౌలు రైతులు మరిచి దురుద్దేశాలు ఆపాదించటం ఎంతవరకు సమంజసమన్నారు. కొందరు కౌలు రైతులు ఆధారాలు లేని ఆరోపణలు ఆపాదించటం సరికాదన్నారు. విరాళాలు, అద్దె గదుల బాడుగల విషయంలో ఒక్క నయా పైసా అవినీతి అక్రమాలు జరగలేదన్నారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు కాకుండా ఆధారాలు చూపితే వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తాను ఈవోగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి దేవస్థానాన్ని అడుగడుగునా అభివృద్ధి చేశామన్నారు. ఎప్పటికప్పుడు అభివృద్ధి విషయంలో భక్తులు అందిస్తున్న సహాయ సహకారాలు ఎప్పటికీ మరువలేమన్నారు. భక్తులతో సంప్రదించి అనంతపురం బళ్ళారి వెళ్లేమార్గంలో ముఖద్వారం ఏర్పాటు చేసిన సంగతులు మరిచిపోయారన్నారు. మాడవీధుల్లో బీటీ రహదారి ఏర్పాటుకు ఎస్సార్ కన్స్ట్రక్షన్ అధినేతతో సంప్రదించి ఏర్పాటు చేశామన్నారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థాన ఆవరణంలో బోరుఏర్పాటు చేశామన్నారు. బ్యాంకు మేనేజర్ సహకారంతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు. చెత్తాచెదారం తొలగింపు విషయంలో ఉరవకొండ ఈవో ఆర్డి చంద్రమౌళి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పరిసరాలు శుభ్రం చేయించామని ఈవో తెలిపారు. దేవస్థానంపై బురద చల్లటం, భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా కొందరు కుట్రపూరిత రాజకీయాలు చేయటం సరి కాదన్నారు. కేవలం ఆధారాలు లేని ఆరోపణలు గుప్పించి దేవస్థాన పరువు ప్రతిష్టకు భంగం కలిగించవద్దని వారిని కోరారు. తాము చేసిన అభివృద్ధి కారణంగా దేవస్థానానికి భక్తులు విరాళాలు అందజేయటానికి ముందుకు వస్తున్నారని ఈవో తెలిపారు. వ్యక్తి,వ్యవస్థ మీద బురద జల్లితే లేనిపోని నిందారోపణలు చేస్తే అది దేవస్థాన అభివృద్ధికి ప్రతిబంధకంగా మారుతుందని ఈవో హితవు పలికారు. గతంలో దేవస్థాన ఇన్స్పెక్టర్గా పని చేశానన్నారు. పదోన్నతి పొంది ఈవోగా విధులు నిర్వర్తిస్తూ, దేవస్థాన అభివృద్ధి చేయమని ఈవో పేర్కొన్నారు. కౌలు రైతులు చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, వాస్తవ దూరమని, తాను ఏ విచారణకైనా సిద్ధమని ఈవో ఖండించారు.దేవస్థానంపై బురద చల్లి, భక్తుల మనోభావాలు దెబ్బతీయొద్దని ఈవో విజయ్ కుమార్ పేర్కొన్నారు.

నిద్రమత్తులో ఎస్కేయూ ఇంజనీరింగ్ అధికారులు !

విశాలాంధ్ర-జెఎన్‌టియుఏ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తరగతులు నేటి నుండి ప్రారంభమవుతాయని ముందస్తుగా తెలిసిన ఇంజనీరింగ్ అధికారులు నిద్రమత్తులో..నిర్లక్ష్యపు వైఖరికి నిదర్శనంగా నిలవడంతో ఈనెల 8 కి మార్పు చేశారు. విశ్వవిద్యాలయ అనుబంధ ప్రైవేట్ కళాశాలలో మాత్రం నేటి నుండే ప్రారంభం కానున్నాయి.మే 15న వేసవి సెలవులు వెల్లడించిన అనంతరం నాటి-నుండి నేటి వరకు అధికారులు చర్యలు చేపట్టకుండా.. ప్రణాళిక కార్యచరణ, విద్యా విధానం అమలు లోపం తేటతెల్లమవుతోంది. వసతిగృహాల్లో హాస్టల్ ఫీజులు వసూలు చేయడంలో ఉన్న ఆసక్తి..వసతి గృహాల పునరుద్ధరణ, విద్యుత్ మరమ్మత్తులు, తాగునీటి సమస్యల పరిష్కారానికి చొరవ చూపు లేకపోయారని విద్యార్థులు పేర్కొంటున్నారు. నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులపై చర్యలు చేపటకపోవడం గమనార్హంగా ఉంది.

భర్త జ్ఞాపకార్థం రూ.10 వేలు విరాళం

విశాలాంధ్ర-యాడికి : పచ్చా రు మేకలపల్లెకు చెందిన ఆమి లినేని వెంకట నాయుడు ప్రథ మ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం భార్య లక్ష్మీదేవి రా యలచెరువులోని లయన్స్ క్ల బ్ సభ్యుల సేవలు గుర్తించి రూ.10 వేలు విరాళంగా ఆదివారం అందజేశారు. ఈ మొత్తాన్ని రాయలచెరువు ఉన్నత, ఆదర్శ పాఠశాలల్లో పది పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు అందజేయాలని లయన్స్ క్లబ్ సభ్యులకు సూచించారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి, క్లబ్ సభ్యులు కులశేఖర్ నాయుడు, చల్ల సూర్యనారాయణ, కూచి సూర్యనారాయణ, ఇస్మాయిల్, ప్రసాద్, రామమోహన్ రెడ్డి, రామనాథ్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో ఉన్న హరిజనవాడలోని ప్రజలకు ఆదివారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా చట్టాలపై సి.ఐ నాగర్జున రెడ్డి అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా అట్రాసిటీ యాక్ట్, ఎక్సైజ్ యాక్ట్, భూ సమస్యలు, మహిళల సంబంధిత సమస్యలు, ఆస్తి నేరాలు, సైబర్ క్రైమ్ , ఫుట్ పెట్రోలింగ్ పై తదితర చట్టాలు వాటి ఉపయోగంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 01, జూలై 2024

పల్లెల్లో అభివృద్ధిని పరుగులు పెట్టిద్దాం..!

రోడ్డు సమస్యను ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి -మండల కన్వీనర్ జయప్ప వెల్లడి..!!

విశాలాంధ్ర-లేపాక్షి: ఏళ్ల తరబడి అభివృద్ధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పల్లెల్లో కూటమి అధికారంలో అభివృద్ధిని పరుగులు పెట్టిద్దామని టీడీపీ మండల కన్వీనర్ జయప్ప పేర్కొన్నారు.ఆదివారం ఉదయం గౌనిగారిపల్లెలో వేడుకలు నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి కార్యకర్తలు, అభిమానులు ఆనందంవ్యక్తం చేశారు. అనంతరం కర్ణాటక సరిహద్దులోని జగిరెడ్డిపల్లి ఆంజనేయస్వామి దేవాలయం ముందు పెద్దఎత్తున కొబ్బరికాయలను కొట్టి కూటమి నాయకులు మొక్కును తీర్చుకున్నారు. అయితే ఈ సం దర్భంగా టీడీపీ జనసేన నాయకులు మాట్లాడుతూ 2019 కు ముందు టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు రోడ్డు నిర్మాణానికి కృషిచేసిన అనంతరం వచ్చిన వైసీపీ ఆపనులు ముందుకు తీసుకెళ్లలేదన్నారు. అధికారంలో ఉన్న నాయకులు అందరంకలిసి ఈరోడ్డు సమస్యను ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లి రోడ్డు పూర్తయ్య విధంగా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు జనసేన మండల కన్వీనర్ బాలాజీగౌడ్, పాపిరెడ్డి, గంగాధర్, హనుమంతు, శివకుమార్,ఎస్.బాలాజీ, రంజిత్, జనసేన, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త మృతికి సంతాపం

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధిలోని కల్లుకుంటకు చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామస్థాయి నాయకుడు ఈడిగ నరసింహమూర్తి(55) అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతి చెందారు.ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన బీసిసంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖా మంత్రి సవిత భర్త వెంకటేశ్వర రావు మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

హాకీ విజేత తిరుపతి జిల్లా జట్టు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో 14వ హాకీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇంటర్ జిల్లా సీనియర్ మెన్ హాకీ ఛాంపియన్షిప్ జూన్ 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగాయి. ఈ పోటీలు శ్రీ సత్యసాయి జిల్లా హాకీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముగింపు రోజు ముఖ్య అతిథులుగా జేఆర్ సిల్క్ అధినేత, ధర్మవరం బిజెపి నాయకులు జింక రామాంజనేయులు, ఆర్ డి టి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ విచ్చేసి క్రీడాకారులతో గౌరవ వందనం స్వీకరించి హాకీ పోటీలను నాలుగవ రోజు ప్రారంభించారు. నాలుగవ రోజు జరిగిన హాకీ పోటీలలో తిరుపతి జిల్లా జట్టు విజేతగా నిలిచినట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంధనాదం సూర్యప్రకాష్ తెలిపారు. ఫైనల్ పోటీల్లో తిరుపతి సత్యసాయి జిల్లా జట్లు తలపడగా 4-1 గోల్స్ తేడాతో తిరుపతి జట్టు విన్నర్స్ గా నిలవగా, శ్రీ సత్య సాయి జిల్లా జట్టు రన్నర్స్ గా నిలిచింది. మూడవ స్థానంలో విశాఖపట్నం జిల్లా ఎన్టీఆర్ జిల్లా పై షార్ట్ అవుట్లో విజయం సాధించిందని తెలిపారు. ఈ మేరకు ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ హాకీ ఆంధ్రప్రదేశ్ సీఈఓ నిరంజన్ రెడ్డి అధ్యక్షులు చాణుక్యరాజులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల పట్ల కూడా రాణించాలని, క్రీడల్లో మంచి నైపుణ్యతను సాధించినట్లయితే ప్రభుత్వ ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా క్రీడల పట్ల ఎంతోమంది మంచి ఉన్నత స్థాయికి కూడా చేరుకోవడం జరిగిందని వారు గుర్తు చేశారు. హాకీ క్రీడల్లో జాతీయ స్థాయిలో ఎదిగేలా మంచి సాధన చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాకీ ఆంధ్రప్రదేశ్ జిల్లా కోశాధికారి థామస్, జిల్లా సహకార దర్శి అరవింద్ గౌడ్, ఉపాధ్యక్షులు గౌరీ ప్రసాద్, హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్, హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణిక్యరాజు, కోశాధికారి థామస్ పీటర్, డైరెక్టర్లు అంజన్న, మారుతి, కిరణ్, అమినుద్దీన్, హాకీ కోచ్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాలిచ్చి పుణ్యం కట్టుకోండి మహాప్రభో..!

విశాలాంధ్ర-కదిరి: కదిరి పట్టణంలోని నిరుపేదలందరికీ పట్టాలిచ్చి పుణ్యం కట్టుకోవాలంటూ రెవెన్యూ అధికారులు వేడుకుంటున్నారు. ఆదివారం సీపీఐ పట్టణ కార్యదర్శి లియాకత్ ఏఐటీయూసీ నాయకులు మధు నాయక్ ఆధ్వర్యంలో నిరుపేదలందరూ కలిసి సర్వే నెంబర్ 83-1పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.భారత్ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గతంలో అనేక భూ పోరాటాలు చేసి నిరుపేదలకు పెద్దఎత్తున పట్టాలిపించడం జరిగింది. ఇందులో భాగంగానే ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

పేకాట జూదరులు అరెస్ట్

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని సీసీ గిరి గ్రామ చివరలో పేకాటస్థావరంలో ఏర్పరచుకుని జూదం నిర్వహిస్తున్నట్లు పక్కా సమాచారంతో మడకశిర సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, గుడిబండ ఎస్సై ముని ప్రతాప్, పేకాట సరులపై దాడి నిర్వహించగా 30 మందిలో 10 మందిని అదుపులో తీసుకొని రూ.10,7000లు, 20 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, 30 మంది పేపటరాయలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే మడకశిర సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వ్యక్తులపై నిఘా ఉంచి కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ కానిస్టేబుల్స్ వెంకటేష్, హరినాథ్, భాస్కర్, శివానంద, నరేష్, పాతన్న, మహమ్మద్ రఫీ, హెూం గార్డ్స్ జగన్నాథనాయక్, చంద్ర, రామప్పలు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం: పేదలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉందని దాత పామిశెట్టి నవశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 150 మందికి ఉదయం అల్పాహారం (టిఫిన్) కుటుంబ సభ్యుల చేత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను తన సంపాదనలో పేదలకు సేవ చేయాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని. తాను చీరల వ్యాపారం చేసుకుంటూ అందులో వచ్చిన ఆదాయంలో కొంత భాగం ఈ అన్నదాన కార్యక్రమానికి ఖర్చు పెడుతున్నట్లు వారు తెలిపారు. గత ఒకటిన్నర సంవత్సరముగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం నాకెంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. పట్టణ ప్రభుత్వ ఆసుపత్రికి పట్టణంలోని వారే కాకుండా ఇతరత్రా గ్రామాల నుండి వైద్య చికిత్స కోసం వస్తున్నారని, అలాంటి వారి కోసం తన వంతుగా ప్రతి ఆదివారం ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం నా కర్తవ్యం గాను, దైవ సేవ గా తాను భావిస్తున్నారని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ మాధవి మాట్లాడుతూ నవ శంకర్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం రోగులకు, వారి సహాయకులకు వరం లాగా మారిందని, ఆకలిని తీర్చే మహెూన్నత కార్యంగా వారు భావిస్తూ కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సమాచార హక్కుపై అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర-ధర్మవరం: సమాచార హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తహసీల్దార్ ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఎన్జీవో హెూంలో ఏర్పాటు చేసిన సమాచార హక్కు ప్రజా సంరక్షణ వేదికకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు పూర్తి దశలో సమాచార హక్కుపై అవగాహన కల్పించినప్పుడే అందరికీ తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా సమాచార హక్కు చట్టంపై పూర్తిగా వివరించడం జరిగిందని వారు తెలిపారు. సమాచార హక్కు పై ఏ సమాచారాన్ని అయినా అన్ని ప్రభుత్వ విభాగం కార్యాలయాల ద్వారా కూడా పొందవచ్చునని తెలిపారు. అదేవిధంగా పట్టణ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. తదుపరి సమాచార హక్కు ప్రజా సంరక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు గోపి పాల్గొన్నారు. అనంతరం వారు సమాచార హక్కు ప్రజా సంరక్షణలో పాటించవలసిన విధి విధానాలు, ప్రజలకు చేయాల్సిన న్యాయ చట్టాలపై వారు వివరణ ఇచ్చారు. అనంతరం జిల్లా కమిటీ పట్టణ కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో డివిజన్ అధ్యక్షులుగా చెన్నా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా హాజీ వలి, ధర్మవరం అధ్యక్షులుగా సోలిగాల్లకొండప్ప, ఉపాధ్యక్షులుగా షామీర్ భాషను ఎన్నుకున్నారు.జిల్లా, పట్టణ డివిజన్ కమిటీ వారు పాల్గొన్నారు.

మండల కన్వీనర్ ఎంపిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-పెనుకొండ : నియోజకవర్గం పరిగి మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్‌గా ఎస్ఎన్ గోవింద్‌రెడ్డిని ఆదివారం పెనుకొండలోని రహదారులు భవనాలు అతిథి గృహంలో ఆపార్టీ కార్యకర్తలు అందరిని సమావేశపరిచి ఏకాభిప్రాయంతో మండల పార్టీ కన్వీనర్ గా నియమించిన బీసి సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత , జౌళి శాఖా మంత్రి సవిత. అనంతరం ఆయన పూలమాలతో సత్కరించారు. గోవింద్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసి పార్టీ అభివృద్ధికి నావంతు కృషి చేస్తానని, మండలంలో అన్ని గ్రామ పంచాయతీ నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పోతానని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. పలువురు మండల నాయకులు, నాయకులు అభినందనలు తెలిపారు.

మంత్రి సవిత కార్యకర్తలతో సమేకం

రాష్ట్ర బలహీనవర్గాల సంక్షేమ చేనేతజౌళిశాఖ మంత్రి సవిత తన క్యాంపు కార్యాలయంలో గోరంట్ల, పెనుకొండ మండల కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, అభివృద్ధి విషయం గురించి చర్చించారు.రేషన్ దుకాణాలు 1న పంపిణీ చేయబోయే పింఛన్ల కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొని, పింఛన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతిఅంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి చొరవ చూపుతున్నాడని మంత్రి తెలిపారు.

మంత్రి సవితను కలిసిన కురుబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్

మంత్రి సవితను వారి క్యాంపు కార్యాలయంలో ఆదివారం కళ్యాణదుర్గం మండల టీడీపీ అధ్యక్షులు కురుబ రాష్ట్ర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ డీకే రామాంజనేయులు మంత్రినిమర్యాదపూర్వకంగా కలిసి ఆమెను సన్మానించి, రాజకీయాల గురించి చర్చించారు. రామాంజనేయులు మంత్రికి విన్నవిస్తూ కష్టకాలంలో పార్టీకి వెంట నడిచామని కళ్యాణ్ దుర్గంలో కొత్త అభ్యర్థి అయిన మంచి మెజార్టీతో గెలిపించామన్నారు.పార్టీ సీనియర్ నాయకులను గుర్తించి నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని మా యొక్క విన్నపాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు.

పరిశుభ్రతలో శానిటరీ ఉద్యోగస్తుల యొక్క త్యాగం మరువు రానిది-మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణ పరిశుభ్రతలో శానిటరీ ఉద్యోగులు సిబ్బంది యొక్క సేవలు మరువు రానివని, వీరి సేవలు అమోఘ్యమని మున్సిపల్ కమిషనర్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ సెక్షన్లో మేస్త్రిగా విధులు నిర్వహిస్తున్న నాగరాజు, పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిలవర్తిస్తున్న సుబ్బరాయుడు పదవీ విరమణ గావించబడ్డారు. పదవీ విరమణ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో అభినందన ఆత్మీయ సభను కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో సూచి శుభ్రత విషయంలో సచివాలయ శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు, పారిశుద్ధ్య కార్మికులు ఎన లేని సేవలు చేస్తూ శుభ్రత పట్ల ఎంతో కీలకపాత్ర వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించుటలో కూడా వారి పాత్ర అమోఘమైనదని తెలిపారు. కరోనా సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా వారు చేసిన విధులు మరువు రానివని వారు తెలిపారు. ప్రతి ఉద్యోగి పదవి విరమణ పొందడం సంతోషము బాధాకరంగా ఉంటాయి, కానీ తన ఉద్యోగంలో చేసిన మంచి పనులు ప్రజలు తోటి ఉద్యోగస్తులు అధికారులు గుర్తుంచుకుంటారని తెలిపారు. మనం చేసే ప్రతి పనిని దైవంగా భావించి బాధ్యతతో కూడిన విధులు నిర్వర్తించినప్పుడే మంచి గుర్తింపును పొందడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం నాగరాజును, సుబ్బరాయుడును కమిషనర్ రామ్ కుమార్ తో పాటు అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మేనేజర్ ఆనంద్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్సన్, కేశవ, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది, కార్యాలయ ఉద్యోగస్తులు అందరూ కలిసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సచివాలయ కార్యదర్శులు, కార్యాలయ శానిటరీ ఉద్యోగస్తులు, పదవీ విరమణ పొందిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆదాయమే ఉద్యోగుల ప్రగతికి మూలం.. డిపో మేనేజర్ సత్యనారాయణ

విశాలాంధ్ర-ధర్మవరం: ఆర్టీసీ ఆదాయమే ఉద్యోగుల ప్రగతికి మూలం అవుతుందని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపోలో కండక్టర్ భయపరెడ్డి, జిపిఎన్ రెడ్డి- డ్రైవర్, ఎస్వీ. రమణ- కండక్టర్, అజీజ్- ఏడిసి పదవీ విరమణ సందర్భంగా అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ విధులలో ఆర్టీసీకి పదవీ విరమణ వారందరూ కూడా ఎన్నో సేవలు అందించి మంచి గుర్తింపు పొందడం పట్ల, వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వీరి శేష జీవితం సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో వెలసిల్లాలని వారు ఆకాంక్షించారు. అనంతరం తోటి ఉద్యోగస్తులు కూడా పదవీ విరమణ గావింపబడిన వారిని తమదైన శైలిలో ప్రసంగిస్తూ వారికి కృతజ్ఞతలను తెలియజేశా రు. అనంతరం డిపో మేనేజర్‌తో పాటు డిప్యూటీ సూపరిడెంట్ ప్రేమ్ కుమార్, ఏఈ. సికిందర్, టి, ఐ-3 శ్రీరాములు, డిపో సీనియర్ ఇన్స్పెక్టర్ పెద్దన్న, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు నాగార్జున రెడ్డి, నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ముత్యాలప్ప ఎడిసి మేదాపురం నరసింహులు, ఎస్ ఎం. సాహెబ్, ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ నాయకులు నర్సింలు, ఆర్వి లక్ష్మి, డిపో కార్యదర్శి ముస్తఫా, రిటైర్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తోటి ఉద్యోగస్తులు పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సత్కరించారు.

కార్పెంటర్స్ సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటాలు చేస్తూనే ఉంటాం...!

విశాలాంధ్ర-ధర్మవరం: కార్పెంటర్స్ సమస్యలు పరిష్కరించేంత వరకు మా పోరాటాలను చేస్తూనే ఉంటామని కార్పొరేషన్ అసోసియేషన్ అధ్యక్షులు శివ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పట్టణంలో భారీ బైక్ ర్యాలును నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు. ఈబైకు ర్యాలీకి ఉమ్మడి జిల్లాలోని కార్పెంటర్స్ అందరూ కూడా పూర్తి మద్దతును ప్రకటించారు. ఎర్రగుంట సర్కిల్ నుంచి పట్టణంలోని ప్రధాన వీధులు మీదుగా బైక్ ర్యాలీ ప్రదర్శన ప్రజల్ని ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం నాయకులు మాట్లాడుతూ యూపీ వర్కర్స్‌ను తీసుకొచ్చి మా ఉపాధికి గండి కొడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్పెంటర్స్ కు పనిముట్లు ప్రభుత్వమే ఇవ్వాలని వారు తెలిపారు. ప్రధానమంత్రి గరీబ్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని తెలిపారు. మేము యూపీ వర్కర్స్‌కు వ్యతిరేకం కాదని, వాళ్ల రాష్ట్రంలో వాళ్ళ జీవనోపాధి చేసుకోవాలని తెలిపారు. కరోనా తర్వాత తమ రంగం పూర్తిగా అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో కొందరు వ్యక్తులు స్వార్థపూరిత చర్యలకు పాల్పడడం దారుణమన్నారు. యూపీ నుంచి కార్మికులను అతి తక్కువ రేట్లకు పనులకు తీసుకొస్తున్నారని మండిపడ్డారు. ప్రతి ఒక్కరూ అసోసియేషన్ నిబంధనలకు కట్టుబడి ఉండాలన్నదే మా లక్ష్యమన్నారు. తమ యొక్క సమస్యలు ఎమ్మెల్యే మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకొని వెళ్తామని తెలిపారు.వందలాదిమంది కార్పెంటర్స్ కుటుంబాలకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ బైక్ ర్యాలీలో వందలాదిమంది కార్పెంటర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సూరి, నంజుండ ఆచారి, పెద్దసంఖ్యలో కార్పెంటర్స్ పాల్గొన్నారు.

విస్తృతస్థాయి సమావేశం విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రొళ్ల: 2న మంగళవారం జరగబోయే కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్ పేర్కొన్నారు. మడకశిరలోని నీలకంఠ కోల్డ్ స్టోరేజ్‌లో జరిగే మడకశిర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంను జయప్రదం చేయాలని కోరారు. ఈనెల 2న మంగళవారం ఉదయం 10 గంటలకు నీలకంఠ కోల్డ్ స్టోరేజ్‌లో నియోజకవర్గంలోని 5 మండలాలకు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు సమావేశానికి అధికసంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలన్నారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు డా. నీలకంఠాపురం రఘువీరారెడ్డి హాజరవుతారన్నారు.ఆయన సమక్షంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని రొళ్ల, అమరాపురం, గుడిబండ, మడకశిర మండలాల కన్వీనర్లు, డివిజన్, మండల స్థాయి, గ్రామస్థాయి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

మడకశిరలో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

విశాలాంధ్ర-ఆగళి: మడకశిర పట్టణంలోని కోల్డ్ స్టోరేజ్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు లోకేష్ తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు మడకశిర నీలకంఠ కోల్డ్ స్టోరేజ్ నిర్వహించే కాంగ్రెస్పార్టీ విస్తృత సమీక్ష సమావేశానికి సిడబ్ల్యూసి సభ్యులు మాజీ మంత్రి రఘువీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ హాజరవుతారన్నారు. బూత్‌కమిటీ సభ్యులు, బుత్ ఏజెంట్లు, నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

పింఛన్ల పంపిణీ పండువలా జరపాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ సూచనలతో టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ మాట్లాడుతూ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచి పెంచిన ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లు రాష్ట్రవ్యాప్తంగా అవ్వ తాతలు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వ్యాధి గ్రస్తులు, మరియు వివిధ వర్గాల పెన్షలు అందజేస్తున్న సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామ సచివాలయ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం గ్రామ సచివాలయం సిబ్బందికి అందుబాటులో ఉండి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వారితో వారికి సహకరించి ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు ఆదేశించిన విదంగా పండగ వాతావరణంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరుపుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులకు తెలిపారు.

పింఛన్ పెంపు పంపిణీ షెడ్యూల్‌ను విడుదల చేసిన మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ : బీసి సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖా మంత్రి సవిత పర్యటన వివరాలు మంత్రి కార్యాలయం విడుదల చేశారు. మంత్రి ఈ విధంగా పెన్షన్ల పంపిణీ చేపట్టనున్నారని షెడ్యూల్ విడుదల చేశారు. మొదటగా సోమందేపల్లి మండల స్నేహలత నగర్, గోరంట్ల మండలం పాలసముద్రం, పరిగి మండలం ఉటుకూరు, ఫ్రైడేటి గ్రామం రొద్దం మండలం మరువపల్లి, పెద్ద మంతురు, రొప్పాల గ్రామం. రొద్దం మండల కేంద్రం, పెనుకొండ మండల కేంద్రం మండలలోని రాంపురం పంచాయతీ నందు కొండం పల్లి ,రాంపురం గ్రామంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ చేతుల మీద పెంచిన పెన్షన్లపంపిణీ కార్యక్రమం ఉండును. అదేవిధంగా సోమవారం జరిగే పెన్షన్ల పంపిణీలో పెనుకొండ నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో ప్రతి నాయకుడు సచి వాలయ సిబ్బందితో కలిసిపాల్గొనాలి, మండల టౌన్ పార్టీ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు , క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు/ఇతర పదవుల్లో ఉన్న నాయకులు ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయాలని కోరారు.

మన్ కీ భారత్ కార్యక్రమాన్ని వీక్షించిన ప్రజలు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆదేశాల మేరకు, ముదిగుబ్బలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మనసులోని మాట ప్రశంసలు కురిపించాయని బిజెపి మండల అధ్యక్షులు సోమల ప్రకాష్ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్యం, ఆరోగ్యం, మహిళా సాధికారత, సమ్మిళిత వృద్ధి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించి, వాటితోపాటు మన్ కీ బాత్ సమా జాన్ని, ప్రజలను కార్యోన్ముఖులను చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమం వంద ఎపిసోడ్ ప్రసారమవుతున్న సందర్భంగా, ప్రధాని మోదీకి భారతీయ జనతా నాయకులు అభినందనలు తెలిపారు. ముదిగుబ్బలో 63 '67,68 బూత్ లో రేడియోలు, టీవీలు, సెల్ ఫోన్లు ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రజలకు వివరించడం చాలా హర్షించదగ్గ విషయమని బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పసుపులేటి వెంకటేష్, వెంకట్ నాయుడు, ముత్తులూరు వెంకటేష్, దేశ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే కందికుంట

విశాలాంధ్ర-కదిరి: నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు.ఆదివారం ఆర్టీసీ అసిస్టెంట్ డిపో మేనేజర్ హరిమోహన్ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మదనపల్లి రోడ్డు లోని పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో వేమల ఫ్యామిలీ వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేడు జరిగే అన్ని రకాల పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నేడు జరిగే పెన్షన్ పంపిణీలో ఇటువంటి అవకతవకలకు తావు లేకుండా సకాలంలో పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు.

క్రికెట్ లో భారత్ గెలుపు పట్ల సంబరాలు

విశాలాంధ్ర-ధర్మవరం: శనివారం జరిగిన ఐసీసీ టీ20 వరల్డ్ కప్ ఫైనల్స్ లో ఇండియన్ టీం గెలుపు పట్ల శ్రీలలిత నాట్య కళానికేతన్ శిష్యబృందం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గురువులు బాబు బాలాజీ కమలా బాలాజీ రామ లాలిత్యాలు మాట్లాడుతూ పిల్లలకు కేవలం నాట్యం మాత్రమే కాకుండా దేశభక్తిని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించమని, ఆ ఇండియా టీం వాళ్లందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ఇండియా ఈ ఘన విజయం సాధించినందుకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడని తెలిపారు. ఈసంబరాలలో పిల్లలు దేశభక్తి పాటలకు నాట్యం చేసి వారి దేశభక్తిని చాటుకోవడం జరిగిందని వారు తెలిపారు. లలిత నాట్య కళానికేతన్ శిష్య బృందం పాల్గొన్నారు.

గురు పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్ లో గల శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో జూలై 21, 22 ఈ రెండు రోజులపాటు గురుపౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు షిరిడి సాయి బాబా సేవాసమితి అధ్యక్షులు వీరనారాయణ, కార్యదర్శి టి సి.నారాయణరెడ్డి, కోశాధికారి జలదంకి సూర్యనారాయణ పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ 21వ తేదీ ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు కాకదాల హారతి, బాబావారికి మంగళస్నానం, ఏకాహం, బాబా గారి పాద దర్శనం, అన్నదాన కార్యక్రమం ధూప హారతి తదితర కార్యక్రమాలు ఉంటుందని తెలిపారు. 22వ తేదీ ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఏకాహం ముగింపు బాబా వారికి మంగళ స్నానం, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి, బాబావారికి లక్ష కుసుమార్చిన, ప్రసాద వినియోగం ఉంటుందని తెలిపారు. భక్తాదులు ఈ గురుపౌర్ణమి వేడుకలకు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని తెలిపారు.

అనాధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని గోట్లురులోని వృద్ధ అనాధాశ్రమంలో పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు కందికుంట జయరాములు, భార్య వెంగమ్మ దంపతుల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు రాజశేఖర్, నాగలక్ష్మి, గీత, రాజు, మనోహరి, సాయి తదితరులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అనాధలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉందని, ప్రతిఒక్కరూ కుటుంబంలో జరిగే ఏకార్యక్రమమైనా సరే అనాధాశ్రమంలో భాగస్వాములు అయితే, మానవతా విలువలు పెరుగుతాయని, ప్రేమ యొక్క విలువలు తెలుస్తాయని వారు తెలిపారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు ప్రపుల్ల చంద్ర దాతలకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు యశస్విని, గౌతమ్, అఖిల్, వెంకీ, భారతి, తేజస్విని, గోవింద్, రమణ, కేశవ్,జ్యోతి నిరోషా తదితరులు పాల్గొన్నారు.

నసనకోట ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధికి చేయూత

విశాలాంధ్ర-రాప్తాడు(రామగిరి): రామగిరి మండలం నసనకోటలో

వెలసిన శ్రీ ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధికి చేయూతనివ్వడం అభినందనీయమని రామగిరి జెడ్పీటీసీ రామ్మూర్తినాయుడు అన్నారు. ముత్యాలమ్మ దేవస్థానం అభివృద్ధి కొరకు మహిళల ఇబ్బంది దృష్టిలో ఉంచుకొని శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవి రెసిడెన్షియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ.40 లక్షల వ్యయంతో మహిళలు, పురుషులకు ఏర్పాటు చేసిన 22 మరుగుదొడ్లు, స్నానాల గదులను ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ముత్యాలమ్మ దేవస్థానం ఈఓ వెంకటేష్, మాజీ ఎంపీపీ పరందామయాదవ్, తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు, నసనకోట ఎంపీటీసీ శ్రీనివాసులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వెంకటరాముడు హాజరయ్యారు. ఆలయ అభివృద్ధికి చేయూతనిచ్చిన బెంగళూరుకు చెందిన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవి బెంగళూరు రెసిడెన్షియల్ ట్రస్ట్ వారు అధ్యక్షులు సిటీ మోహన్, ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో పూలమాలలు వేసి సన్మానించారు.